రూ. 1,725/- విలువైన కైనెటిక్ మిక్సీ బహుమతికి అర్హమైన కథ



# ఆమని

— వి. సులేఖ

ఈరోజు వెదర్ 'క్లౌడీ'గా వుంది. సన్నని తుంపర ప్రారంభమైంది. అదే చిలికి చిలికి పెద్దదయితే పేషంట్ల కోసం చూట్టం వేస్ట్. మా ఏరియాలో ఎంత మందికి ఒంట్లో బాగోకపోతే అంత ఆనందం నాకు. నా ఆలోచనకు నాకే నవ్వొస్తుంది.

బోర్ కొడ్తూంది. మెడికల్ జర్నల్ తిరగేస్తూ కూర్చున్నా. అంతలో గ్రీన్ కర్టెన్ కదిలింది.. ఓ పద్ధెనిమిదేళ్ళమ్మాయి లోపలికి వచ్చింది. ఎడమ చేతినుండి రక్తం కార్తోంది. కొబ్బరి బొండం చెక్కుతుంటే సికెల్ తగిలి కట్ అయినట్లు చెప్పింది. ఓ రెండు సూచర్స్ వేసి కట్టు కట్టాను. దెబ్బ లోతుగా తగిలిందేమో బ్లడ్ బానే పోయింది.

బయట వర్షం ఉధృతం అయింది. అవ్వటాన్కి ఆరు గంటలే అయినా అర్థరాత్రిలా వుంది. సడెన్‌గా కరెంట్ పోయింది. లక్కీగా ముందు రోజే తెచ్చిన గేస్ లైట్ వుండడం కొంత నయం.

ఆ అమ్మాయి ఓసారి బయటకు చూస్తూ "ఓగాడ్, హెవీ రెయిన్, ఇప్పుడెట్లా పోయేది?" లోకంలో వున్న విషాదమంతా ఆ మొహంలోనే ప్రస్ఫుటమవుతోంది.

ఏమనుకుందో ఏమో లోపలికి వచ్చి నా ఎదురుగా కుర్చీలో కూర్చుంది. చూట్టాన్కి సోషల్‌గా మూవ్ అయ్యే అమ్మాయిలానే కన్పిస్తోంది.

"నేనిక్కడ ఉమన్స్ కాలేజీలో ఫస్ట్ బిఎస్‌సి చేస్తున్నా. పేరు ఇందాక ప్రిస్క్రిప్షన్‌కి చెప్పాను కదూ. ఆమని"

"నైస్‌నేమ్" హార్ట్‌ఫుల్‌గా చెప్పాను. అందంగా వున్న దాన్ని మెచ్చుకోటం, వెంటనే దాన్ని ఎక్స్‌ప్రెస్ చెయ్యటం మొదట్నుండి నాకలవాటు.

తర్వాత కామ్‌గా కూర్చుంది. నేనొకలాంటి ఇన్‌కన్వీనియన్స్ ఫీలవుతున్నా. ఫ్రెష్‌గా మెడిసిన్ చేసి క్లినిక్ ఓపెన్ చేశానేమో అన్నింటిలోనూ నాకు కొత్తే. వర్షం తగ్గే సూచనలేవీ కన్పించడం లేదు.

ఆమని నా టేబిల్ మీదున్న కేలండర్‌వేపు చూస్తోంది.

ఇప్పుడా అమ్మాయిని 'హెడ్ టుటో' చూసే అవకాశం కల్గింది. ఫీచర్స్ పెద్ద గొప్పగా లేకపోయినా ఒకలాంటి ఎట్రాక్షన్. ఫేర్ కాంప్లెక్షన్. ఓసారి చూస్తే అలా చూస్తూ వుండిపోవాలన్న తపన. ఇది చాలా కొద్ది మందిలో మాత్రమేవుంటుంది. ఆ చామ్ యీమెలో పూర్తిగా వుంది. దానికి తోడు

హస్కీ వాయిస్!

ఆ గొంతులోని వైబ్రేషన్స్‌కి నా పల్స్ రేటుపెరిగి పోయి కల్గించిన టెంప్టేషన్స్ నుండి ఇంకా నేను తేరుకోక మునుపే ఆమె నవ్వుతూ నా వైపు చూసింది.

"ఇలాంటి వెదర్‌లో మంచి కంపెనీలో చక్కటి కాఫీ తాగితే బావుంటుంది కదూ"

నేను నవ్వుతూ చూశాను.

"వానలో తడిసిన మట్టి వాసన చాలా బావుంటుంది కదూ"

ఆమె టేస్ట్‌కి మెచ్చుకోలుగా చూశాను.

ఎదురుగా వున్న 'రీడర్స్ డైజెస్ట్' తిరగేస్తూ 'డిమాన్‌స్ట్రేషన్' అంటే 'ప్రాక్టికల్'గా అనా?" అంది రెప్పలు పైకెత్తి.

'ఆ' అన్నా పొడిగా.

"ఈ సెకెండ్ కొటేషన్ చూశారా?" అంటూ పుస్తకాన్ని నా వైపు తిప్పింది.

నేను కాస్త ముందుకు వంగి చదివాను.

"లవ్ యీజ్ నాట్ వెన్ టాక్ట్. బట్ ఇరెసిస్టబుల్ వెన్ డిమాన్ స్ట్రేటడ్"

"ప్రేమంటే మాటల్లోనంత తేలిక కాదు. చేతల్లో దాన్ని నిరోధించలేం" అని చెప్పాను ఆమె కర్థమయ్యేలా.

ఆమెకది అర్థం అవ్వక అడిగింది కాదని నాకు తెలుసు. ఆమెఅడిగిన తీరు మాత్రం సిన్సియర్‌గా వుంది.

ఆమె నన్ను పట్టించుకోవడం లేదు. ఏదో ఆలోచిస్తూ "అంటే బై ఎక్స్‌పీరియన్స్ అనా?" అంది మళ్ళీ. ఈసారి ఆ మొహంలో ఏ భావమూ లేదు.

"అవును" అన్నాన్నేను నవ్వుతూ.

"నిజం కదూ" ఆ మాట పెదవులది కాదు. ఆమె బోటమ్ ఆఫ్ హార్ట్ నుండి మనసు పొరల మడతల్ని తోస్కుంటూ ట్రాన్స్ నుండి జారిపోయిన మాట.

ఈ సార్నేను 'సర్‌ప్రైజింగ్' స్మైలిచ్చాను.

కొద్దిసేపటికే ఆమె తేరుకుంది. 'ఇదే' ఆమెలో నాక్నచ్చిన ప్రత్యేకత. మళ్ళీ తన మామూలు ధోరణిలో–

"ఏంటీ? ఇందాకట్నించి చూస్తున్నా మీరెక్కువగా మాట్లాడరా" అడిగింది నవ్వుతూ పుస్తకాన్ని ఓ చేత్తో మడిచి.

"ఏం మాట్లాడాలి?" తత్తరపడ్డాను.


"మరెట్లా టైమ్ పాస్? ఇప్పట్లో వాన తగ్గేలా లేదు" స్వగతంగా అంది.

నా మనసు మాత్రం ఎక్కడో విహరిస్తుంది. ఇంత ప్లీజింగ్ వెదర్‌లో ఇంకా ప్లెజెంట్ అయిన కంపెనీ. ఎప్పుడూ రొటీన్ లైఫ్‌తో విసుగేస్తున్న నాకు ఇదో తియ్యని అనుభూతి.

నాలో వున్న పురుషుడు నెమ్మదిగా మేల్కొంటున్నాడు.

చదువు, సంస్కారం తుఫాను గాలుల్లో కొట్టుకుపోతూ నా కెదురుగా 'ఆపోజిట్ సెక్స్' అంతే అంతకు తప్ప వేరే ఆలోచన లేదు.

ఎంత ట్రై చేస్తున్నా నా 'ఫేసియల్ ఎక్స్‌ప్రెషన్స్'ని దాచలేకపోతున్నా. నా కోర్కెని అణచలేకపోతున్నా.



ఆ అమ్మాయి నా దురాలోచన పసిగట్టినట్లుంది. ఆమె మొహంలో సైతం తత్తరపాటు. కాని క్షణంలో సగం సేపు మాత్రమే.

ఇప్పుడామె 'నెర్వస్'గా ఫీలవ్వట్లేదు. ముందుకన్నా 'ఫ్రీ'గా వుంది. నా మైండ్ డైవర్ట్ చేయటాని కనుకుంటా "ఇండోర్ క్రికెట్ ఆడుకుందామా?" అంది.

నా దురాలోచనకి సగం తెరపడింది. తేరుకుంటూ ఆమెను చూశా.

"ఎట్లా? ఏం లేవు ఆడటానికి" అన్నా.

"ఎందుకు లేవు? ఈ రీడర్స్ డైజెస్ట్, మీ ప్రిస్క్రిప్షన్ పేపర్, మీ పెన్ వున్నాయి కదా?

మీరు ఇండియా, నేను వెస్టిండీస్" అంటూ పేపర్ మధ్యలో గీతగీసి మా పేర్లలో మొదటి అక్షరాలు చెరోపక్క రాసి కింద ఒక్కో టీమ్ క్రికెటర్స్ పేర్లు వరసగా రాసి ఓ స్కోర్ బోర్డ్ రెడీ చేసింది.

"ఫస్ట్ బేటింగ్ మాది" అంటూ రీడర్స్ డైజెస్ట్‌లో ఓ పేజీ తీసి ఆ పేజీ నంబర్‌లో ఆఖరి అంకె ఆ క్రికెటర్ రన్స్ కింద వేస్తోంది.

ఈ ఆట ఏదో భలేగా వుంది. నా టీమ్‌లో మొదటి ఆటగాడు 'డక్ అవుట్.' క్లాప్స్‌కొడ్తూ చిన్న పిల్లలా నవ్వింది. అయితేనేం ఆటలో ఆఖరికి మా టీమే గెల్చింది.

"కంగ్రాట్స్" అంటూ ఆమె షేక్ హాండిస్తోంటే టచ్ అయిన ఫింగర్స్‌తో పాటు ప్రకంపనాలు ఒళ్ళంతా ప్రసరిస్తూ మళ్ళీ మొదలు, తెరకొద్దిగా కొద్దిగా తెరుచుకుంటూ.

ఈ సారి ఇట్టే నా ప్రవర్తనలోని తేడా పసిగట్టింది. తెలివయిందే. అందుకే నాకు అవకాశం ఇవ్వకుండా వెరైటీగా టైమ్ పాస్ చేస్తోంది.

"ఇప్పుడు పూర్తిగా మీరే మాట్లాడాలి. ఏదయినా సరే. ఆఖరికి మీ సబ్జెక్ట్ అయినా. ఓ.కే?" ఆ మాటల్లో కవ్వింపు.

అదిగో ఆ గొంతే నన్ను వివశుణ్ణి చేస్తోంది. స్వర్గపు టంచులదాకా తీస్కుపోతోంది.

బయటహోరుగాలి. ఆగి ఆగి ఉరుములు.

"పోనీ. మీతో నేనే మాట్లాడించనా?"

ఎలర్ట్ అయ్యాన్నేను.

"ఎట్లా?" అన్నా యీసారి ఉత్సుకతతో.

"ఇప్పుడు నేనో జర్నలిస్ట్‌ని. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేస్తా ఓ.కే?"

మళ్ళీ తెర మూస్కొంటోంది నెమ్మదిగా. ఇంటర్వ్యూ ఫేస్ చెయ్యటాన్కి సిద్ధమయ్యాను మానసికంగా.

"నమస్కారం" అంటూ ఆరంభించి నా హాబీస్, ఫేవరెట్ నేమ్స్ అన్నీ వరుసగా అడుగుతూ ఆఖరిగా, "'సెక్స్' మీద మీ అమూల్యాభిప్రాయం" అంటూ అర్థోక్తిలో ఆగిపోయింది.

అంతవరకు కాజువల్‌గా మాట్లాడిన నాకు ఇప్పుడేం చెప్పాలో తోచలేదు.

'బ్లేంక్ ఫేస్'తో చూస్తున్నా.

ఆ అమ్మాయి నవ్వు కళ్ళల్లో ఆరంభమై లిప్స్ మీదుగా గొంతు వాకిట్లోంచి తెరలు తెరలుగా గదంతా అల్లుకుంది.

నవ్వుతున్నప్పుడు ఒక బుగ్గ మీద డింపుల్. కంఠం మీద థంబ్‌తో ప్రెస్ చేసినట్లు చిన్న నొక్కు. మ్యూజికల్ నోట్‌లా పైకి కిందకి రిథమిక్‌గా కదుల్తూ.

ఈ సారి నాలో కోర్కెతోపాటు ఆరాధన. ఆమె ప్రతి చిన్న కదలికా ప్రతి అణువుకు కొత్తందాల్ని సంతరిస్తూ కాంక్షగా నన్నే పిలుస్తున్నట్లు.

మళ్ళీ నాలో తెర నెమ్మదిగా పైకి కదుల్తోంది.

"అయ్యో, కనీసం నో కామెంట్ ప్లీజ్ అనయినా చెప్పండి"

అప్పుడు గుర్తొచ్చింది, నేను ఇంటర్వ్యూ ఫేస్ చేస్తున్నానని.

నా ఓటమిని ఒప్పకోటం నాకిష్టం లేదు. అందుకే అతికష్టం మీద "సేక్రెడ్ థింగ్" అన్నా. ఆ జవాబు నాకే వింతగా వుంది. నా దృష్టిలో అంత


## బహుమతులు అందజేస్తున్నవారు



పవిత్రమయిందే అయితే నాలో ఇంత అంతర్మధనం దేనికి? ఇన్ని టెంప్టేషన్స్ ఎందుకు?

నిజంగా పవిత్రమయిందే అయితే అసలా ఫీలింగ్ వుండదే!

అయినా నాకేమీ అమ్మాయిలు కొత్తకారే_ పోనీ కొత్తవల్ల అలా అయిందను కోటాన్కి! ఆల్‌రెడీ ఓ లవర్‌తో ఎంజాయ్ చేస్తున్నానే.

నాలో ఎంత 'హిపోక్రసి!' ఎంత నటన! అంతలో వర్షం తగ్గినట్లు చిన్న చిన్న చినుకులు ఆగి ఆగి పడుతున్న చప్పుడు. ఆమని లేచింది.

"థాంక్యూ ఫర్ యువర్ ప్లెజెంట్ కంపెనీ. బై.గుడ్ నైట్" ఆమెని వెళ్ళిపోతోంది.

ఆమె తెరమరుగయ్యాక చూశా టేబిల్ మీద ప్రిస్క్రిప్షన్ లో 'ఆర్టిస్టిక్'గా రాసున్న వాక్యాలు.

"లుక్ యంగ్ చాప్ సెక్స్ యీజ్ బయలాజికల్ నీడ్ బట్ మన మంచి ప్రవర్తన వల్లే అది సేక్రెడ్ థింగ్ అవుతుంది"- ఆమని.

నాలో తెర తెగి జారిపోయింది, నా నేరో మైండ్‌ని కూడా తనతో తీస్కు పోతూ ప్రశాంతంగా నన్ను మిగిల్చి. తుఫాను వెల్సిన రాత్రిలో ఒంటరిగా మిగిలాను. ◆

# జీవితంలో నటించనివారంటూ ఎవరైనా వుంటారా?

## ఫేమస్ సైకియాట్రిస్ట్ విశ్లేషణ!

నటనని జీవితంగా తీసుకొనేది కొందరే; కాని జీవితాన్ని నటనగా తీసుకొనేవారు ఎందరో!

ఏ వ్యక్తికయినా రెండు జీవితాలుంటాయి- అతడు ప్రొఫెషనల్ అయితే. అవి- పర్సనల్ లైఫ్; ప్రొఫెషనల్ లైఫ్!

డాక్టర్లు సిగరెట్స్ తాగుతారు. కాని తాగవద్దని, తన పేషెంట్స్‌కి చెబుతారు. అలాగే ఆల్కహాల్!

ఒక డాక్టరు దగ్గరికి స్త్రీలు- పురుషులు; పెళ్ళయినవారు- కానివారు కూడా వెళ్తారు. ఎవరికీ చెప్పకోలేని విషయాలు కూడా చెబుతారు. పరాయి మగవాడు తాకగూడని/ చూడగూడని భాగాలను డాక్టర్లు తాకుతారు/ చూస్తారు. అక్కడ అతనొక డాక్టరు. అంతే!! ఆ డాక్టరు పట్ల/ ఆ వృత్తిపట్ల పేషెంట్లకు వుండే నమ్మకమే వారితో అలా చెప్పనిస్తుంది; డాక్టరు ఎక్కడెక్కడో తాకినా మరోలా ఆలోచించనీయదు. పేషెంట్ల వద్ద ప్రొఫెషనల్‌గా బిహేవ్‌చేసే డాక్టరు తన భార్య దగ్గర మొగుడుగా/ మగవాడుగా మారిపోతాడు. పేషెంట్ వద్ద డాక్టరుగా వుండవలసిన వారు సాధారణ మగవాడుగా మారితే? అన్న ప్రశ్నకి సమాధానమే ఈ కథ! హ్యూమన్ వీక్‌నెస్‌ని ఈ కథలో చాలా బాగా ప్రాజెక్ట్ చేశారు.

డా॥ ఇండ్ల రామసుబ్బారెడ్డి



ఎమ్.డి. (సైకియాట్రీ) డి.పి.ఎమ్. (నిమ్‌హాన్స్).
ఎఫ్.ఐ.పి.ఎస్. సైకియాట్రిస్ట్
ఫోన్: 77040 (హా) 64838 (ఇల్లు)
'ప్రశాంతి' విష్ణువర్ధనరావు వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2

అంతకుమించి, ఈ కథానాయికది "హిస్టీరికల్ పర్సనాలిటీ"

అటెన్షన్ సీకింగ్ బిహేవియర్-

సెడక్టివ్ బిహేవియర్-

ఈ రెండూ మానసికంగా ఎదగని ఆ వ్యక్తి మనస్తత్వాన్ని తెలియజేస్తాయి. నలుగురూ తనని గుర్తించాలి; తనని పొగడాలి- అన్న తపన వీరికి వుంటుంది. సర్వసాధారణంగా ఈ రకమైన స్త్రీలలో "ఫ్రిజిడిటీ" (జడత్వం) వుంటుంది. డాబులు చెప్పకునే గుణమున్నవారు ఎదుటి వ్యక్తిని మాటలతో/ చేతలతో/ చూపులతో రెచ్చగొట్టి ఆఖరి క్షణంలో తప్పకుంటారు. వీరికి ఇదొక రకమైన ఆనందం!

ఈ కథలో ఆమనిని చూడండి. వాతావరణం క్లౌడీగా వుంది. డాక్టరు ఒంటరిగా వున్నాడు- కుర్రవాడు. తాను అవివాహిత. అతనితో, ఆ పది నిమిషాలలోనే మాటలు కలిపింది; స్నేహం చేసింది; గేమ్స్ మొదలెట్టింది. అతడి మనసులో గాఢముద్ర వేసింది; క్రికెట్‌లో తాను ఓడిపోయినా, ఫైనల్‌గా మాటల్లో అతడ్నే ఓడించి ఓ మెసేజ్ ఇచ్చివెళ్ళింది.

"సెక్స్ ఈజ్ ఎ బయలాజికల్ నీడ్ బట్..."

దానికి వయసుతోనూ, బాధ్యతలతోను, హోదాలతోను సంబంధలేక పోవచ్చు. కాని మనిషి శ్రేయస్సుకు, కుటుంబ సంక్షేమానికి, సమాజ ఆరోగ్యానికి, మనమే కొన్ని హద్దులు- పద్ధతులు పెట్టుకొన్నాం- ఆచరిస్తున్నాం. వావి-వరస, చిన్నా- పెద్ద, నీతి-నియమం- ఇవన్నీ లేకపోతే 'సెక్సే-జీవితం'- 'జీవితమే-సెక్స్' అయితే, ఆ వ్యక్తికి- కుటుంబానికి అది క్షేమకరం కాదు. అది వినాశనానికే దారి తీస్తుంది. ప్రేమ పవిత్రం- పెళ్లి పవిత్రం- సెక్స్ అంతకంటే పవిత్రం- అయితే మనసా, వాచా, కర్మణా పాటించినప్పుడు మాత్రమే!

మనిషి 'హ్యూమన్ బీయింగ్' మాత్రమే కాదు, 'సెక్స్ బీయింగ్' కూడా!

- అన్న నిజాన్ని మనం మర్చిపోగూడదు.

డాక్టరు అన్నవారు ఒక రుషిలా తన డ్యూటీకి పరిమితం కావాలి; మనసుని లగ్నం చేయాలి. డాక్టరు పేషెంట్ల విషయాల్ని హృదయానికి తీసుకోగూడదు; మెదడుకే పరిమితం చేయాలి!

తన వద్దకు వచ్చిన ఆమనని హిస్టీరికల్ పర్సనాలిటీగా ఐడెంటిఫై చేయడంలో డాక్టరుగా విఫలమయ్యారు. ఆ వైఫల్యమే జీవితంలోనూ తప్పటడుగు వేయించబోయింది. థర్మామీటరు టెంపరేచర్‌ని - స్టెత్ హార్ట్ బీట్‌ని చెబుతుంది. కాని పేషెంట్ సైకాలజీని ఈ రెండే కాదు. ఏ కంప్యూటరూ స్టడీ చేయలేదు. డాక్టర్లు పేషెంట్‌ని పేషెంట్‌గానే చూడాలి. 'సెక్సువల్ బీయింగ్'గా చూస్తే ఆరంభమవుతుంది పతనం....

— 